RNI-TELTEL/2017/72695

15 అక్టోబర్ 2022

శుభ

# తెలంగాణ

శనివారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 5, సంచిక :227

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## నామినేషన్ దాఖలు చేసిన పాల్వాయి స్రవంతి



మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి నామినేషన్ దాఖలు చేశారు. చండూర్ లోని తహసీల్దార్ కార్యాలయంలో ఆమె కాంగ్రెస్ తరఫున నామినేషన్ వేశారు. నామినేషన్ సందర్భంగా బంగారు గడ్డ గ్రామం నుంచి చండూర్ ఎమ్మార్వో కార్యాలయం వరకు పాల్వాయి స్రవంతి భారీ ర్యాలీగా తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే సీతక్క, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజల్ని వంచించి బీజేపీలో చేరిండు**


మునుగోడు ఉప ఎన్నిక ధన బలానికి ప్రజా బలానికి

వివరాలు 2లో..

# మునుగోడు బై పోల్.. ముగిసిన నామినేషన్ల పర్వం

**మునుగోడులో నామినేషన్ల పర్వం ముగిసింది. నామినేషన్ల దాఖలుకు చివరిరోజైన ఇవాళ చండూరుకు అభ్యర్థులు క్యూ కట్టారు. దాదాపు 129 మంది అభ్యర్థులు, మొత్తం 187 సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలుస్తోంది. ప్రధాన పార్టీలతో పాటు భూ నిర్వాసితులు, ఓయూ స్టూడెంట్స్, ఇండిపెండెంట్లు నామినేషన్లు వేశారు. రేపు నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. 17వరకు ఉపసంహరణకు టైం ఉంది.**

## మునుగోడు ఉప ఎన్నికకు 129 మంది నామినేషన్!



**ప్రధాన పార్టీలు..**

మునుగోడు ఉప ఎన్నికకు నామినేషన్ల పర్వం ముగిసింది. ప్రధాన పార్టీలైన.. టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, టీజేఎస్, బీఎస్పీ నుంచి అభ్యర్థులు తమ నామినేషన్లు వేశారు. టీఆర్ఎస్ నుంచి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బీజేపీ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇప్పటికే నామినేషన్లు వేయగా.. చివరిరోజు కాంగ్రెస్ నుంచి పాల్వాయి స్రవంతి నామినేషన్ వేశారు. ఇక టీజేఎస్ నుంచి పల్లె వినయ్ కుమార్ మరో సెట్ నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమానికి టీజేఎస్ చీఫ్ కోదండరామ్ హాజరయ్యారు. బీఎస్పీ నుంచి శంకరా చారి నామినేషన్ వేయగా.. చివరిరోజు ప్రజాశాంతి పార్టీ నుంచి %ఖాూ% పాల్ నామినేషన్ వేసి ట్విస్ట్ ఇచ్చారు.

**కిష్టరాంపల్లి, చర్లగూడెం భూ నిర్వాసితులు..**

మునుగోడు ఉపఎన్నికలో నామినేషన్ వేసేందుకు చర్లగూడెం, కిష్టరాంపల్లి భూ నిర్వాసితులు చండూరుకు భారీగా తరలి వచ్చారు.అయితే నామినేషన్ వేసేందుకు పోలీసులు ఐదుగురికి మాత్రమే అనుమతి ఇచ్చారు. 50 మంది నామినేషన్ వేస్తామన్న నిర్వాసితులకు.. పోలీసులు అనుమతి ఇవ్వకపోవటంతో వాగ్వాదం జరిగింది. దీంతో 15 సెట్ల నామినేషన్ దాఖలు చేసేందుకు రిటర్నింగ్ ఆఫీసర్ దగ్గరకు వెళ్లారు. వీరితోపాటు ఓయూ విద్యార్థులు, యుగ తులసి ఫౌండేషన్ తరఫున కొంతమంది, పలు కుల సంఘాల నేతలు, ఇండిపెండెంట్లు నామినేషన్లు వేసినట్లు తెలుస్తోంది.

ఇప్పటివరకు ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు మొత్తం 56 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా.. లాస్ట్ డే.. 70 మందికిపైగా నామినేషన్ వేసినట్లు సమాచారం. రేపు నామినేషన్లు పరిశీలన కార్యక్రమం ఉంటుంది. ఈ నెల 17వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడవు ఇచ్చారు. నవంబర్ 3న మునుగోడు ఉప ఎన్నిక పోలింగ్ జరగనుంది. 6న కౌంటింగ్ ఉంటుంది.

**గుర్రంపై వచ్చి నామినేషన్**

మునుగోడు బై పోల్ సందర్భంగా వెరైటీగా గుర్రంపై వచ్చి నామినేషన్ వేశారు డాక్టర్ వీరబోగ వసంతరాయలు. నాంపల్లి మండలానికి చెందిన వసంతరాయలు... తమను సర్కార్ పట్టించుకోవటం లేదన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత బీసీలోని ఒక్క కుమ్మరి కూడా అసెంబ్లీకి వెళ్లలేదన్నారు. ఒగ్గు కళాకారుల ఆటపాటలు, బోనాలతో ర్యాలీగా వచ్చి నామినేషన్ వేయడం అందరినీ ఆకర్షించింది.

**వినూత్న ప్రచారం..**

మునుగోడు బైపోల్ లో కొందరు యువకులు వినూత్న ప్రచారం చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర క్యాంపెయిన్ చేశారు దుప్ప సురేశ్ బృందం.

రాజకీయ పార్టీల అభ్యర్థులకు కాకుండా.. నోటాకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నోటాకు ఎక్కువ ఓట్లు వేస్తే.. ఎన్నిక రద్దవుతుందన్నారు. రాజ్యాంగం ఇచ్చే నిధులతో మునుగోడును అభివృద్ధి చేస్తామన్నారు యువకులు.



## బీజేపీలోకి బూర నర్సయ్య గౌడ్..!

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడు ఉప ఎన్నిక వేళ టీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది. పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ బీజేపీలో చేరనున్నారని తెలుస్తోంది. మునుగోడు టిక్కెట్ ఆశించిన ఆయన.. టిక్కెట్ దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్నారు. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న బూర నర్సయ్య గౌడ్ బీజేపీ పెద్దలతో భేటీ అయినట్లు తెలుస్తోంది. నిన్న రాత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తో కలిసి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ తరుణ్ చుగ్ తో బూర నర్సయ్య గౌడ్ భేటీ అయినట్లు తెలుస్తోంది. ఇవాళ రాత్రి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో బూర నర్సయ్య గౌడ్ సమావేశంకానున్నారని సమాచారం అందుతోంది. ఈ నేపథ్యంలో ఆయన త్వరలోనే కషాయ కండువా కప్పుకోనున్నారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బూర నర్సయ్య గౌడ్ బీజేపీలో చేరితే.. మునుగోడు ఉప ఎన్నిక వేళ టీఆర్ఎస్ కు పెద్ద షాక్ అని

వివరాలు 2లో..

## ఇంటర్‌లో వంద శాతం సిలబస్‌తో పరీక్షలు




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఇంటర్మీడియట్ సిలబస్ పై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రానున్న వార్షిక పరీక్షలతోపాటు సప్లిమెంటరీ పరీక్షలను వంద శాతం సిలబస్ తోనే నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం తరఫున ఇంటర్మీడియట్ బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. కరోనా మహమ్మారి.. లాక్ డౌన్ పరిణామాల కారణంగా గత రెండేళ్లుగా 70 శాతం సిలబస్ తోనే బోధన, పరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే. తగినన్ని రోజులు క్లాసులు నిర్వహించలేని పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో విద్యార్థులపై భారం పడకుండా ప్రభుత్వం 70 శాతం సిలబస్ తోనే విద్యాబోధన, పరీక్షలు జరిపించింది. అయితే ఈ విద్యా సంవత్సరం ఎలాంటి

వివరాలు 2లో..

## బూర నర్సయ్యగౌడ్ నన్ను కలవలేదు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బూర నర్సయ్యగౌడ్ తనను కలవలేదని రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ తరుణ్ చుగ్ అన్నా రు. బీజేపీ జాతీయ పార్టీ అని, ఎవ రు ఎప్పుడైనా పార్టీలో చేరవచ్చు న్నారు. నర్సయ్యగౌడ్ చేరిక పై తనకు సమాచారం లేదన్నారు. మునుగోడులో బీజేపీ గెలవడం ఖాయమని తరుణ్ చుగ్ ధీమా వ్యక్తం చేశారు. అటు

వివరాలు 2లో..

## బీజేపీకి దమ్ముంటే మా సవాల్ స్వీకరించాలి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి మరోసారి బీజేపీకి సవాల్ విసిరారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అప్పనంగా కట్టబెట్టిన ఆ రూ. 18 వేల కోట్లు నల్లగొండ

వివరాలు 2లో..

## కరెంటు, నీటి సరఫరా పునరుద్ధరించండి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఉస్మానియా యూనివర్శిటీ (ఓయూ) హాస్టళ్ల లో వెంటనే విద్యుత్, నీటి సరఫరా పునరుద్ధరించాలని హైకోర్టు ఆదేశించింది. హాస్టళ్లలో విద్యుత్, నీటి సరఫరా పునరుద్ధరించకపోతే రేపు రిజిస్ట్రార్ ధర్మాసనం ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. ఈ మేరకు ఓయూ హాస్టల్ విద్యార్థుల పిటిషన్ పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 2వ తేదీ నుంచి హాస్టళ్ల లో విద్యుత్, నీటి సరఫరా తొలగించడంతో విద్యార్థులు హైకో ర్టును ఆశ్రయించారు. ముందస్తు సమా చారం ఇవ్వకుండా ఈనెల 26 వరకు సెలవులు పొడిగించారని పిటి షన్ లో పేర్కొ న్నారు. ఈ నెల 27వ తేదీ నుంచి సప్లిమెం టరీ పరీక్షలు ఉన్నాయని, హాస్టళ్లు మూసివే యడం వల్ల దూర ప్రాంతాల నుంచి వచ్చే నిరుపేద విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారని పిటిష నర్లు న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. పిటిష నర్ల వాదనలు విన్న న్యాయస్థానం వెంటనే కరెంటు, నీటి సరఫరా పునరుద్ధరించాలం టూ ఓయూ అధికారులను ఆదేశించింది.

వివరాలు 2లో..

## ఆడబిడ్డకు ఒక్క ఛాన్స్ ఇవ్వండి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడును దత్తత తీసుకుంటానంటూ మంత్రి కేటీఆర్ డ్రామాలు ఆడుతున్నారని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి విమర్శించారు. గతంలో దత్తత తీసుకున్న గ్రామాల్లో ఇప్పటి వరకు ఏం ఒరగబెట్టారని ప్రశ్నించారు. ఎన్నికలు పూర్తికాగానే టీఆర్ఎస్ నేతలు పత్తా లేకుండా పోతారని రేవంత్ రెడ్డి విమర్శించారు. టీఆర్ఎస్ నేతలు ఎన్ని హామీలిచ్చినా.. నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని నియోజకవర్గ ప్రజలకు సూచించారు.

**ఆడబిడ్డను గెలిపించండి...**

మునుగోడులో 12సార్లు ఎన్నికలు జరిగితే ఇప్పటి వరకు ఒక్క ఆడబిడ్డ గెలవలేదని.. అందుకే ఈసారి పాల్వాయి స్రవంతిని గెలిపించాలని రేవంత్ పిలుపునిచ్చారు. సీతక్క సమ్మక్క అయితే..

వివరాలు 2లో..

## టీడీపీలో చేరిన కాసాని జ్ఞానేశ్వర్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ టీడీపీలో చేరారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సమక్షంలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాసానికి కండువా కప్పి ఆయనను సాదరంగా పార్టీలోకి అహ్వానించారు చంద్రబాబు. పార్టీకి తెలంగాణలో పూర్వవైభవం తీసుకురావాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని ఈ సందర్భంగా చంద్రబాబు అన్నారు. అందుకోసం సభ్యత్వ నమోదు, ప్రజా సమస్యలపై పోరాటాలకు శ్రీకారం చుట్టాలని నేతలకు బాబు సూచించారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. కాసాని జ్ఞానేశ్వర్ 2018లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. గతంలో ఎమ్మెల్సీగా, రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మెన్ గానూ కాసాని పనిచేశారు.



# కరెంటు, నీటి సరఫరా పునరుద్ధరించండి

-మొదటి పేజి తరువాయి

అంతకుముందు.. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. హాస్టల్స్ లో విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో రోడ్లపై బైఠాయించారు. సెమిస్టర్ పరీక్షలు పూర్తవడంతో ఈనెల 26వ తేదీ వరకు విద్యార్థులకు ఓయూ అధికారులు సెలవులు ఇచ్చారు. అయితే.. ఈ నెల16వ తేదీన గ్రూప్ 1 పరీక్ష ఉండటంతో చాలామంది విద్యార్థులు పరీక్షకు ప్రిపేర్ అవుతున్నారు. ఈ సమయంలో హాస్టల్స్ లో కరెంట్, వాటర్ నిలిపివేసి.. హాస్టల్స్ ఖాళీ చేయమనడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీసీ రవీందర్ స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

# బూర నర్సయ్యగౌడ్ నన్ను కలవలేదు

-మొదటి పేజి తరువాయి

బూర నర్సయ్య బీజేపీ పెద్దలతో భేటీ అయ్యేందుకు ఢిల్లీ వెళ్లినట్లుగా వార్తలు వస్తున్నాయి. మునుగోడు టిక్కెట్ ఆశించిన బూర నర్సయ్యగౌడ్ కు టీఆర్ఎస్ షాకిచ్చింది. కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అభ్యర్థిగా అనౌన్స్ చేయడంతో ఆయన అసంతృప్తిగా ఉన్నారు. ఈ క్రమంలో పార్టీ మారలనే ఆలోచనలో నర్సయ్యగౌడ్ ఉన్నట్లుగా తెలుస్తోంది. తెలంగాణ ఉద్యమంలో బూర నర్సయ్య గౌడ్ క్రియాశీలక పాత్ర పోషించారు. 2013 టీఆర్ఎస్‌లో చేరిన ఆయన.. 2014 లోక్ సభ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ తరపున భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలుపొందారు. 2019లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు.

# ఆడబిడ్డకు ఒక్క ఛాన్స్ ఇవ్వండి

-మొదటి పేజి తరువాయి

స్రవంతి సారలక్కగా మారుతుందని అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి చివరి శ్వాస వరకు ప్రయత్నించారని రేవంత్ అన్నారు. మునుగోడులో గెలుపు కోసం ప్రత్యర్థి పార్టీల నాయకులు సీసాలు, డబ్బుల సంచులు తీసుకొచ్చారని విమర్శించారు. 8 ఏళ్లుగా టీఆర్ఎస్ అధికారంలో ఉన్నా మునుగోడును అభివృద్ధి చేయలేదని విమర్శించారు. 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన కూసుకుంట్ల నియోజకవర్గ అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. పాల్వాయి స్రవంతిని ఓడించేందుకు టీఆర్ఎస్, బీజేపీ నేతలు ప్రయత్నిస్తున్నారని.. నియోజకవర్గ ప్రజలు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

# కోమటిరెడ్డి బ్రదర్స్ అంటే కోవర్టులు కాదు.. పేదలకు కొండంత అండ



కోమటిరెడ్డి బ్రదర్స్ అంటే కోవర్టులు కాదని.. పేద ప్రజలకు కొండంత అండ అని మునుగోడు బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ అవినీతి సొమ్మంతా కక్కించి కటకటాలలోకి పంపిస్తామని, తెలంగాణ ప్రజల బతుకులు బాగుపడాలంటే కేసీఆర్ ను గద్దెదించాలని కోరారు. ఎనిమిది ఏళ్లలో టీఆర్ఎస్ ప్రభుత్వం మునుగోడు నియోజకవర్గానికి ఒక్క పైసా ఇవ్వలేదని..కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి వెయ్యి కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. శుక్రవారం ఆయన నాంపల్లి మండలం గట్ల మల్లేపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వచ్చిన రాజ్ గోపాల్ రెడ్డికి మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఇసుక మాఫియా, ల్యాండ్ మాఫియాతో పాటు కాళేశ్వరం పేరిట కేసీఆర్ కుటుంబం లక్ష కోట్లు దోచుకుందని ఆయన ఆరోపించారు. కేసీఆర్ దోచుకున్నసొమ్మంతా కక్కియ్యకపోతే తన పేరు రాజగోపాల్ రెడ్డి కాదన్నారు. అసెంబ్లీలో ప్రజల తరఫున అడిగేవాళ్ళే లేకుండా 12 మంది ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రజాస్వామ్యాన్ని సీఎం కేసీఆర్ ఖూనీ చేశాడని విమర్శించారు. మునుగోడులో విజయం బీజేపీకే దక్కుతుందని వెల్లడించిన రాజ్ గోపాల్ రెడ్డి.. తాను గెలిచిన వెంటనే గ్రామాల్లో బెల్టు షాపులు లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి , నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు అందెల శ్రీరాముల యాదవ్ పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన పాల్వాయి స్రవంతి

-మొదటి పేజి తరువాయి

మధ్య జరుగుతున్న ఎన్నికలని పాల్వాయి స్రవంతి అన్నారు. నామినేషన్ అనంతరం మాట్లాడిన ఆమె.. ప్రజల్ని నైతికంగా వంచించి రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరారని విమర్శించారు. మునుగోడు ఆడబిడ్డనైన తనను ఈ ధర్మ యుద్ధంలో గెలిపించాలని స్రవంతి కోరారు. పాల్వాయి గోవర్ధన్ రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేస్తానన్న ఆమె.. కొంగుచాచి అడుగుతున్న ఒక్క అవకాశం ఇవ్వండని మునుగోడు ప్రజలను అభ్యర్థించారు.

**17 వరకు నామినేషన్ల ఉపసంహరణ**

మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించి ఈ నెల 7న ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ ఈ రోజుతో ముగియనుంది. శనివారం అధికారులు నామినేషన్లు పరిశీలించనున్నారు. ఈ నెల17వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. నంబర్ 3న మునుగోడు ఉప ఎన్నిక పోలింగ్ జరుగనుండగా.. నవంబర్ 6న ఓట్ల లెక్కింపు జరగనుంది.అదే రోజున ఫలితాలు వెలువడనున్నాయి.

# ఆత్మ విశ్వాసంతో ఎదగాలి: సుమన్




**కూకట్ పల్లి, ):** నేటి పోటీ సమాజంలో ఆత్మ విశ్వాసంతో ఎదగాలని ప్రముఖ సినీనటుడు సుమన్ అన్నారు. కూకట్ పల్లి వివేకానందనగర్ లో గల టైకా కరాటే సెంటర్ ను సందర్శించారు. ఈ సదర్భంగా నవంబర్ 6వ తేదీన జరగబోయే ఛాంపియన్ షిప్ పోటీల బ్రోచరును ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. తన ఎదుగుదల ముందుగా టైక మార్షల్ ఆర్ట్స్ తోనే ప్రారంభమైందని, తన సినీ ప్రస్థావం ఫైటర్ గానే ప్రారంభమై హీరోని చేసిందని అన్నారు. నేటి సమాజంలో ఆత్మ రక్షణ కోసం ఈ మార్షల్ ఆర్ట్, కరాటే క్లాసులను ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని కోరారు. అనంతరం టైక వ్యవస్థాపకులు అశోక్ చక్ర చక్రవర్తి మాట్లాడుతూ తమ కలాశాలలో సుమారు 10 వేల మంది కోచింగ్ తీసుకున్నారని, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటే విద్యార్థులను నేషనల్ స్థాయికి తీసుకెళ్లేందుకు తమ వంతు కృషి చేస్తానని అన్నారు.

# కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ బాకీ



**కూకట్ పల్లి,అక్టోబర్14 ):** కూకట్ పల్లి ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కరాటే మాస్టర్ అబ్దుల్ బాకీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కరాటే అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. స్టేట్ కరాటే డు అసోసియేషన్ ప్రెసిడెంట్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా శుక్రవారం సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ బాకీ మాట్లాడుతూ ఆత్మ రక్షణతో పాటు శారీరక దారుణ్యానికి కరాటే తోడ్పాటు అందిస్తుందని చెప్పారు. తనను ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ జహంగీర్, మజర్, రామస్వామి, విజయ్ కుమార్, కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి దమ్ముంటే మా సవాల్ స్వీకరించాలి

-మొదటి పేజి తరువాయి

జిల్లా అభివృద్ధికి ఇవ్వండి.. నామినేషన్ల ఉపసంహరణకు ఇంకా మూడు రోజుల సమయం ఉంది. స్వచ్ఛందంగా పోటీ నుంచి తప్పుకుంటాం.. అందుకు మీరు సిద్ధమేనా అని బీజేపీకి జగదీశ్ రెడ్డి సవాల్ విసిరారు. టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా సంస్థాన్ నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెం, గుజ్జ గ్రామాల్లో జగదీశ్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుతోనే మునుగోడు అభివృద్ధి సాధ్యమని తేల్చిచెప్పారు. బావులకు మీటర్లు తీసుకువచ్చే దొంగలను గ్రామాల్లోకి రానివ్వొద్దని ప్రజలకు సూచించారు. బీజేపీకి ఓటు వేస్తే బావులకు మీటర్లు పెట్టమని బాండ్ రాసిచ్చినట్లేనని ఆయన పేర్కొన్నారు. మీటర్లు రావొద్దంటే టీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేయ్యాలని విజ్ఞప్తి చేశారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, 24గంటల కరెంట్ కోసం కేంద్ర నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వని మోదీ, అమిత్ షాలు ఎందుకు ఒక్క మనిషి కోసం రూ. 18 వేల కోట్లు ఖర్చు పెట్టారని ప్రశ్నించారు. ఆ డబ్బు మాకివ్వండి పోటీ నుండి స్వచ్ఛందంగా తప్పుకుంటామని స్పష్టం చేశారు. నామినేషన్ విత్ డ్రాకు ఇంకా 3 రోజుల సమయం ఉంది. దమ్ముంటే మా సవాల్‌ను స్వీకరించాలని జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు.

మోదీ హయాంలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. వ్యవసాయ బావులకు మీటర్లు పెట్టేందుకు,

విద్యుత్ , వ్యవసాయ చట్టాలకు కేసీఆర్ ఒప్పుకోకపోవడంతోనే కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ తరహా పథకాల అమలు కోసం తన సొంత రాష్ట్రంలో ప్రజల నుండి వస్తున్న డిమాండ్‌తోనే కేసీఆర్‌పై మోదీ కోపం పెంచుకున్నారని మంత్రి పేర్కొన్నారు.

# బీజేపీలోకి బూర నర్సయ్య గౌడ్..!

-మొదటి పేజి తరువాయి

రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పటికే మునుగోడులో రాజకీయ పార్టీలు హోరాహోరీగా ప్రచారం చేస్తున్నాయి.

**కొంతకాలం నుంచి అసంతృప్తిగా బూర నర్సయ్య**

2014లో టీఆర్ఎస్ పార్టీ నుంచి భువనగిరి ఎంపీగా బూర నర్సయ్యగౌడ్ గెలిచారు. తిరిగి 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ భువనగిరి నుంచి పోటీ చేసి ఓడిపోయారు. సొంత పార్టీ నేతలే బూర నర్సయ్య గౌడ్ ను ఓడించారనే ప్రచారం జరిగింది. ఇదే విషయంపై పార్టీ అధిష్టానానికి కూడా బూర నర్సయ్యగౌడ్ ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత ప్రతీ సమయంలో తన వాయిస్ వినిపిస్తూ వచ్చారు.

**మునుగోడు టిక్కెట్ ఆశించిన బూర నర్సయ్య**

మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా బూర నర్సయ్య గౌడ్ టీఆర్ఎస్ టిక్కెట్ ఆశించారు. మునుగోడులో బీసీ సామాజిక వర్గానికి చెందిన వారి ఓట్లు ఎక్కువగా ఉన్నాయని, ఆ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎక్కువగా ఓసీ నేతలే గెలిచారని.. ఈసారి %u=ా% పార్టీ బీసీకే టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. టికెట్ ఆశిం చడంలో కూడా తన గళం గట్టిగా వినిపించారు. మంత్రి జగదీష్ రెడ్డి తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తనను పార్టీ మీటింగులకు పిలువడం లేదంటూ పార్టీ నాయకులు, కార్యకర్తల ఎదుట అసంతృప్తి వ్యక్తం చేశారు.

# ఇంటర్‌లో వంద శాతం సిలబస్‌తో పరీక్షలు

-మొదటి పేజి తరువాయి

అవాంతరాలు లేకుండా సజావుగా ప్రారంభమై, తరగతులు కరోనాకు ముందు స్థాయిలోనే జరుగుతున్న విషయం తెలిసిందే. జూన్ 15 నుండి కాలేజీలు ప్రారంభం అయ్యాయని.. త్వరలోనే విద్యార్థులకు 100 శాతం సిలబస్ బోధన పూర్తవుతుందని ఇంటర్ బోర్డు అధికారులు ప్రభుత్వానికి తెలియజేశారు. దీంతో సిలబస్ పై విద్యాశాఖ ఉన్నతాధికారులు, నిపుణులతో సమీక్షించిన ప్రభుత్వం వారి సూచనల మేరకు 100శాతం సిలబస్ తో పరీక్షలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. వచ్చే ఇంటర్ వార్షిక పరీక్షలను.. అలాగే సప్లిమెంటరీ పరీక్షలను వంద శాతం సిలబస్ తో పూర్తి స్థాయిలోనే పరీక్షలు నిర్వహించనున్నట్టు ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాలు జారీ చేసింది.

# ఎంజీబీఎస్ టు హైకోర్ట్.. అడ్వకేట్లకు ఉచిత బస్ సర్వీసులు




హైకోర్టు అడ్వకేట్లకు ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్ నుంచి హైకోర్టు వరకు ఉచిత బస్సు సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి. ఎలాంటి టికెట్ అవసరం లేకుండా ఈ రూట్ లో నిర్దిష్ట సమయాల్లో అడ్వకేట్లు బస్సుల్లో రాకపోకలు సాగించవచ్చు. హైకోర్టు పనిచేసే అన్ని రోజుల్లో అడ్వకేట్లు ఉచిత బస్ సర్వీసులను వాడుకోవచ్చు. ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్ నుంచి ఉదయం 9.40, 10.10, 10.40 గంటలకు హైకోర్టుకు బస్సులు బయలుదేరుతాయి. ఇక హైకోర్టు నుంచి సాయంత్రం 4.30, 5.10, 5.40 గంటలకు ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్ కు బస్సులు బయలుదేరి వెళ్తాయి. తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ ఈవిషయాన్ని ఓ ప్రకటనలో తెలిపింది. అసోసియేషన్ సభ్యులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని పేర్కొంది. దీనిపై హైకోర్టు ఈనెల 11న సర్క్యులర్ ను విడుదల చేసిందని వెల్లడించింది.

# చెన్నై, బెంగళూరు, మైసూర్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్




దేశంలో ఐదో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు నవంబర్ 10న ప్రారంభం కానుంది. ఇది చెన్నై, బెంగుళూరు, మైసూర్ మధ్య నడవనుంది. ఇటీవలే ప్రధాని మోడీ నాలుగో వందే భారత్ ఎక్స?ప్రెస్ ను ప్రారంభించారు . ఢిల్లీ, -హిమాచల్ ప్రదేశ్ మధ్య ఇది నడుస్తుంది. గత నెలలో మూడో వందే భారత్ రైలును మోడీ ప్రారంభించారు. గాంధీ నగర్, ముంబయి మార్గంలో నడిచే ఆ రైలు ప్రమాదానికి గురికావడంతో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఈనేపథ్యంలో వెంటనే దీనికి రిపేర్ చేసి ట్రాక్ మీదకు తీసుకొచ్చారు. మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ఢిల్లీ- వారణాసి మధ్య , రెండో వందే భారత్ రైలును ఢిల్లీ- శ్రీ వైష్ణోదేవి మాతా, కట్రా మధ్య మోడీ ప్రారంభించారు. వందే భారత్ రైలులో 16 కోచ్‌లు ఉంటాయి. ఈ రైలు కేవలం 140 సెకన్ల సమయంలో 160 కి.మీ. వేగం అందుకుంటుంది. దీపావళి నాటికి హైదరాబాద్ నుంచి వందే భారత్ ఎక్స?ప్రెస్ రైలు ప్రారంభం అయ్యే అవకాశం ఉంది.

# కల్తీ ఆహారం పై ఆరోపణలు వస్తే సంబంధిత అధికారులపై ఉపేక్షించేది లేదు: మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



(హైదరాబాద్ /శుభ తెలంగాణ)కల్తీ ఆహారం పై ఆరోపణలు వస్తే సంబంధిత అధికారులపై ఉపేక్షించేది లేదని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి హెచ్చరించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు, ఏ.ఎం.హెచ్.ఓ లతో శుక్రవారం సాయంత్రం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ఫుడ్ సేఫ్టీ అధికారులు కల్తీ నివారణకు కఠిన చర్యలు తీసుకోక పోవడం మూలంగా కార్పొరేటర్లు, ప్రజల నుండి అనేక ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో సర్కిల్ వారీగా షాపుల్లో తనిఖీ చేయడంలో నిర్లక్ష్యం వహించడం వల్ల ఫుడ్ సేఫ్టీ అధికారుల పై అనేక ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. లైసెన్స్ షాపులతో పాటు నాన్ లైసెన్స్ షాప్ ల నుండి ఆహార పదార్థాలపై తనిఖీ, శాంపిల్స్ సేకరణ చేయాలని అన్నారు. ఫుట్ పాత్ పై అమ్ముతున్న ఆహార పదార్థాలు తనిఖీ చేయకపోవడం మూలంగా ప్రజలు అట్టి ఆహారాన్ని తిని ప్రజలు రోగాల పాలవుతున్నారని మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు రోజువారీగా చేసిన తనిఖీలు, శాంపిల్స్ వివరాలు రోజువారీగా నివేదిక ను అందజేయాలని అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి పరిధిలో 22 మంది ఫుడ్ సేఫ్టీ అధికారులు, ఇద్దరు గెజిటెడ్ ఫుడ్ ఇన్ స్పెక్టర్లు, పనిచేస్తున్నారని, అయినా ఆశించిన ఫలితాలు రావడం లేదు మేయర్ అన్నారు. ఇకనైనా పనితీరును మెరుగుపరచుకొని ఎలాంటి ఫిర్యాదు లు, ఆరోపణలు రాకుండా పని చేయాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏ.ఎం.హెచ్.ఓ లు, వెటర్నరీ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులతో ఆహార కల్తీ పై మొబైల్ టీమ్ ఏర్పాటుకు, ఆయా విభాగాల అధికారులతో మరొక మొబైల్ ఎన్ ఫోర్స్ మెంట్ టీమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా కిరాణా షాప్ ల అసోసియేషన్ లు, ఇతర వ్యాపార సంఘాల అసోసియేషన్ సభ్యులకు అవగాహన కల్పించి కల్తీ, నాణ్యత ప్రమాణాలు లేని పదార్థాలు అమ్మకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. అదేవిధంగా ధృవీకరణ లేకుండా మాంసాన్ని అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చీఫ్ వెటర్నరీ అధికారిని మేయర్ ఆదేశించారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్నవారికి అవగాహన కల్పించి లైసెన్స్ ఇప్పించాలని, వినని పక్షంలో వారిపై చర్యలకు వెనుకాడకూడదని మేయర్ అధికారులను కోరారు. సేకరించిన శాంపిల్స్ ను తొందరగా ఫలితాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సి.ఎం.హెచ్.ఓ డా.పద్మజ, చీఫ్ వెటర్నరీ ఆఫీసర్ డా.అబ్దుల్ వకీల్, జాయింట్ కమిషనర్ సంధ్య, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ బాలాజీ, గెజిటెడ్ ఫుడ్ ఇన్ స్పెక్టర్ సుదర్శన్ రెడ్డి, ఏ.ఎం.హెచ్.ఓ లు, ఫుడ్ సేఫ్టీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఉపఎన్నిక లో ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ భేతి సుభాష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం....







(చౌటుప్పల్ /శుభ తెలంగాణ )ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో మునుగోడు ఉప ఎన్నికల ప్రచారానికి చౌటుప్పల్ పురపాలక సంఘం లక్కారం లోని 7,8 వార్డు ల ఇంఛార్జి గా ఉప్పల్ నియోజకవర్గ కార్పొరేటర్లు , టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులతో కలిసి మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రవేశపెట్టే ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ మునుగోడు ఉపఎన్నిక బరిలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ పన్నాల దేవేందర్ రెడ్డి ,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి,గరిక సుధాకర్, బన్నల ప్రవీణ్ ముదిరాజ్,సుడుగు మహేందర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి,మేకల ముత్యం రెడ్డి,వేముల సంతోష్ రెడ్డి, కాటేపల్లి రవీందర్ రెడ్డి, గిల్బర్ట్, పెద్దాపురం కుమారస్వామి, వాసు దేవ్ గౌడ్, కొరపక అంజి, కొక్కొండ జగన్, కంచర్ల సోమి రెడ్డి, జెసిబి రాజు, మస్క సుధాకర్, ఉప్పల్ నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఎం.కె బద్రుద్దీన్ ,చిన్న దుర్గయ్య ,బాబు , నందికంటి శివ ,ఎదుల కొండల్ రెడ్డి, దాసరి కరుణాకర్,రాజ్ కుమార్, సాయి కుమార్,స్వీట్ హౌస్ రాజు,వెంకటేశ్వర్ రెడ్డి, రవీందర్ గౌడ్ , రామానుజం, అశోక్ గౌడ్ ,కుమార్ యాదవ్, వంశి రాజ్, సర్పరాజ్ ,స్థానిక టిఆర్ఎస్ నాయకులు నవీన్ రెడ్డి, బాలరాజు, సంజయ్ బాబు,నవీన్, ప్రవీణ్, సత్తయ్య గౌడ్, మల్లయ్య గౌడ్, శంకర్ ముదిరాజ్, ఎండి గౌస్, కెప్టెన్ రవి,టిఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .





## మునుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి మల్లారెడ్డి తో ప్రచారంలో పాల్గొన్న భారత రాష్ట్ర సమితి హయత్ నగర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ గంగని నాగేష్.......



# ఆపద్బాంధవుడిలా ఆదుకుంటున్న బి ఎల్ ఆర్ ట్రస్ట్...

**ఎవరికి ఏ ఆపద వచ్చినా సకాలంలో స్పందించి వారికి బి ఎల్ ఆర్ ట్రస్ట్ అండగా ఉంటుంది..**

**ట్రస్ట్ సభ్యుడు నేమూరి మహేష్ గౌడ్ ...**



(కాప్రా /శుభ తెలంగాణ) ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ నాగార్జున నగర్ కాలనీ కి చెందిన బీటెక్ పూర్తి చేసిన రాజేష్ ఇటీవల రోడ్ ప్రమాదం లో తీవ్రంగా గాయపడి 26 రోజులు కోమాలో ఉన్నాడు . కోలుకుని వ్యక్తి చికిత్స అనంతరం ఇంటికి తీసుకొచ్చారు.అతని వైద్య చికిత్స ఖర్చుల కోసం బి ఎల్ ఆర్ ట్రస్ట్ ద్వారా శుక్రవారం రూ.10,000 నగదును నేమూరి మహేష్ గౌడ్ రాజేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి, బాబు, వేణుగోపాల్ రెడ్డి, అర్జున్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# 75 మైక్రోన్ లోపు ఉన్న ప్లాస్టిక్ కవర్లను వాడొద్దు ...

**కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్ శంకర్ ...**

**ప్లాస్టిక్ వాడే స్థానంలో జ్యూట్ బ్యాగులను వాడడం ఎంతో శ్రేయస్కరం....**



( కాప్రా /శుభ తెలంగాణ ) శుక్రవారం జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కవర్ల వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన కాప్రా సర్కిల్ మున్సిపల్ కమిషనర్ ఎన్ శంకర్ 75 మైక్రోన్ లోపు ఉన్న ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించకూడదని దుకాను దారులకు, వీధి వ్యాపారులకు, అలాగే ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల జరిగే నష్టాలను ప్రజలకు, వ్యాపారులకు, వివరించారు. రాష్ట్రంలో ప్లాస్టిక్ పై ఉన్న నిషేధాన్ని గుర్తు చేశారు. కావున ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడే స్థానంలో జ్యూట్ బ్యాగులను వాడడం ఎంతో శ్రేయస్కరమని తద్వారా పర్యావరణాన్ని కాపాడుకునే అవకాశం ఉంటుందని. నేటి నుంచి ప్లాస్టిక్ కవర్లను వాడడం మానివేయాలని ఒకవేళ గనుక చౌక ధర ప్లాస్టిక్ కవర్లను వాడినట్లయితే కచ్చితంగా వినియోగదారులపై జరిమానా విధించే అవకాశం ఉంటుందని రేపటి నుండి కాప్రా సర్కిల్ పరిధిలో జిహెచ్ఎంసి సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ నాగరాజు, ఎస్ ఎఫ్ ఏ లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘట్కేసర్ మున్సిపాలిటీ కి నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీ వేమన రెడ్డి......



(ఘట్కేసర్/శుభ తెలంగాణ) శుక్రవారం ఘట్కేసర్ మున్సిపాలిటీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ ను శాలువతో సన్మానించిన ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ , మరియు కౌన్సిలర్లు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఘట్కేసర్ మునిసిపాలిటీ కి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ వేమన రెడ్డి కి స్వాగతం పలుకుతూ శాలువతో సత్కరించటం జరిగిందని. ఘట్కేసర్ మునిసిపాలిటీ అభివృద్ధి కి కృషి చేయాలని మునిసిపాలిటీ లో ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే పరిష్కరానికి కృషి చేపట్టాలని కోరారు, అదేవిధంగా అక్రమ నిర్మాలకు, పార్కు కబ్జా లకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ఘట్కేసర్ మునిసిపాలిటీ ప్రజలకు సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి, నశ్రీన్ సుల్తానా , సల్లూరి నాగజ్యోతి నర్సింగ్ రావు, చిలుగురి హేమలత గోపాల్ రెడ్డి,బర్ల శశికళ దేవేందర్ ముదిరాజ్, కడుపొల్ల మల్లేష్, మేకల పద్మారావు , బత్తుల నరేష్ యాదవ్ ,కుతడి రవీందర్, కో-ఆప్షన్ సభ్యులు బొక్క సురేందర్ రెడ్డి , మేనేజర్ అంజి రెడ్డి , తదితరులు పాల్గొన్నారు ....

# గురునానక్ గ్రూఫ్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ లో భారీ అక్రమ కట్టడాలు






**ప్రభుత్వ ఆదాయానికి గండి**

**అనుమతులు లేకున్న యధేచ్చగా అక్రమ నిర్మాణాలు**

**కొనసాగుతున్న పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు**

**కౌన్సిలర్ లే గురు నానక్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపైపిర్యాదు చేసిన పట్టించుకోని మున్సిపల్ అధికారులు**

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని గురునానక్ గ్రూఫ్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ కళాశాలలో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. హెచ్ఎండిఏ నుంచి అనుమతులు రాకుండా కళాశాల యజమాన్యం కళాశాల క్యాంపస్ లో భారీగా అక్రమ నిర్మాణాలు చేపడుతుంది. మున్సిపాలిటీ కమిషనర్ యుసూప్ గురునానక్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ కళాశాల యజమాన్యంతో కుమ్మకై అక్రమ నిర్మాణాను ప్రోత్సహిస్తున్నారని ఇబ్రహీంపట్నం ప్రజాప్రతినిధులు లే ఆరోపిస్తున్నారు. ఇంతకు మునుపే న్యూస్ ఇండియా పత్రికలో ఈ అక్రమ నిర్మాణాలపై కథనాలు ప్రచురితమైయ్యాయి. పత్రిక కథనాలు వచ్చిన రోజు మాత్రమే స్పందించి తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి కళాశాల యజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కళాశాలయజమాన్యానికి , అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలుఉన్నాయి.

**కౌన్సిలర్ లు, చైర్మన్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం**

గురునానక్ గ్రూఫ్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ లో అక్రమ నిర్మాణాలుజరుగుతున్నాయని ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్ లు మోహన్ నాయక్, ఈర్లపల్లి సునితా వెంకట్ రెడ్డి, ఆకుల మమత నందు,శంకరయ్య, నరాల విశాల విద్య సాగర్ , సుల్తాన బేగం వీరితో పాటు ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి కూడ గురునానక్ గ్రూప్ ఆప్ ఇన్స్టిట్యూషన్ పై చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు ఫిర్యాదు చేసిన కనీసం అక్రమ కట్టడాల నిర్మాణాలను, అక్రమ మట్టి తవ్వకాలను పనులను సైతం ఆపడంలో కమిషనర్ శ్రద్ధ చూపడం లేదని కౌన్సిలర్లే గుసగుసలాడుతున్నారు. చిన్న పాటి అక్రమ నిర్మాణాలపై జేసిబిలతో పడిపోయే మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ ఇంత భారీ అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవడంలో విఫలం ఎందుకు అవుతున్నారన్న ప్రశ్న ఇబ్రహీంపట్నంలో తలెత్తుతుంది. సుమారు 25 బిల్డింగ్ లతో ఈ కళాశాలలో యూనివర్సిటీ ఏర్పాడింది అంత పెద్ద నిర్మాణాలు ఉన్న కళాశాలలో మున్సిపల్ ట్యాక్స్ చాలా తక్కువగా వస్తుందని ఏకంగా మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి ఆరోపించడం గమన్హారం.



గురునానక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజీ పై మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తున్న కౌన్సిలర్లు

## గురునానక్గ్రూఫ్ ఆఫ్ ఇన్సిట్యూషన్ లో రీ అసిస్మెంట్ చేయాలి

ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు న్యూస్ ఇండియా తెలుగు ప్రతినిధితో మాట్లాడుతూ గురునానక్ గ్రూప్ ఆఫ్ ఇన్సిట్యూషన్ లో జరిగే అక్రమ నిర్మాణాలపై పత్రికలో నిజాలను వెలికి తీయడం పట్ల సంతోషంగా ఉందని ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు అన్నారు. గురునానక్ గ్రూఫ్ ఆఫ్ ఇన్సిట్యూషన్ లో అక్రమకట్టడాలు జరుగుతున్నాయని మా దృష్టికి కూడ వచ్చిందని ఆమె అన్నారు. అందులో సుమారు 25 భవనాలు ఉన్నట్లుగా తెలిసిందని వాటిని రీ అసిస్మెంట్ (మళ్లి కొలతలు ) వేసి ఇప్పుడున్న రేట్ల ప్రకారం ట్యాక్స్ వసూలు చేయాలని మున్సిపాలిటీ అధికారులను ఆదేశించామని తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న కట్టడాలకు హెచ్ఎండిఏకు రూ. 10వేల రషీదును ఫీజు కట్టామని కళాశాల అధికారులు చెప్పడం దారుణమని అన్నారు. చిన్న పాటిభవనల అనుమతులకు లక్ష ల రూపాయలు ప్రజలు కడుతున్నారని ఇంత పెద్ద భారీ భవనాల నిర్మాణాలకు రూ. 10వేలు ఎలా హెచ్ఎండిఏకు కడుతారని ఆమె అధికారులను ప్రశ్నించినట్లు తెలిసింది. వెంటనే పూర్తి



వివరాలు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి అందజేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఏది ఏమైన సీట్లు అమ్ముకుంటు కోట్ల రూపాయలు గడిస్తున్న గురునానక్ గ్రూఫ్ ఆఫ్ యజమాన్యం మున్సిపాలిటీ ఆదాయానికి గండి కోడుతుందని ప్రజలే ప్రజాప్రతినిధులు సైతం కళాశాలయ జమాన్యంపై ఫిర్యాదు చేస్తున్నారు. కమిషనర్ యూసుఫ్ ఎలాంటి చర్యలుకళాశాల యజమాన్యంపై చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

-మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు

## బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రాహుల్ కిరణ్ జన్మదిన వేడుకలు



ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సోదరుడు సౌత్ ఇండియా డిక్కీ వైస్ ప్రెసిడెంట్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చంటి రాహుల్ కిరణ్ గారి జన్మదిన వేడుకలు స్వగ్రామంలో పోతుల బొగుడ గ్రామంలో జన్మదిన వేడుకలు రాయికోడ్ మండల బి ఆర్ ఎస్ నాయకులు కేక్ కట్ చేసి అనంతరం శలావలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి బిర్ఎస్ యువ నాయకులు అంజి, బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి నజీమ్ పటేల్, ఉప సర్పంచ్ నాగేష్, యాదగిరి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మునుగోడు ఉప ఎన్నికలలో ప్రచార జోరు పెంచిన టిఆర్ఎస్ నాయకులు





మునుగోడు ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ నిర్ణయించిన అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారికి మద్దతుగా చిలకనగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్,ఉప్పల్ శాసన సభ్యులు భేతి సుభాష్ రెడ్డి కలిసి ఈ రోజు చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోనీ 7వ,8వ వార్డులలో ఇంటింటికి వెళ్లి ముమ్మర ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలిపించడమే తమ లక్ష్యమని లికార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు గ్రామ గ్రామాన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలకనగర్ డివిజన్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల్ల కొండల్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ ఏడవ వార్డ్ కంటెస్టెంట్ కౌన్సిలర్ ,నవీన్ రెడ్డి, శంకర్ ముదిరాజ్ ,ప్రధాన కార్యదర్శి జగన్, పుష్పరాజ్, రామానుజం, రవీందర్ గౌడ్, ఫోటో బాలు, మెహమూద్, శ్యాము, బాలు తదితరులు పాల్గొన్నారు

## స్ట్రెస్ మేనేజ్మెంట్ పై అవగాహన సదస్సు

**● ప్రిన్సిపాల్ డాక్టర్, కె.జ్యోత్స్నప్రభ**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో శుక్రవారం రోజున జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మానసిక నిపుణులు డివిఆర్ అయ్యల్వార్ గారిచే విద్యార్థులు,అధ్యాపకులకు స్ట్రెస్ మేనేజ్మెంట్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డివిఆర్ అయ్యల్వార్ విద్యార్థులు అనవసర విషయాలకు ప్రాధాన్యతనిచ్చి మానసిక ఒత్తిడికి గురవుతున్నారని మానసిక ఒత్తిడిని జయించినప్పుడే వివిధ రంగాలలో రాణించగలరని తెలిపారు. అదేవిధంగా ఒత్తిడి నివారణకు పలు మార్గాలను సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్, కె.జ్యోత్స్నప్రభ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివినప్పుడే ఒత్తిడిని అధిగమించగలరని, సరియైన ఆహారం,యోగా, ధ్యానం వంటివి ఒత్తిడిని అధిగమించడంలో ప్రముఖపాత్ర వహిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి. శ్రీనివాస్ రెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్, ఇంతియాజుద్దీన్ ఫారూఖీ, అధ్యాపకులు డాక్టర్,డి.వి. రావు,పి. సత్యనారాయణ, డాక్టర్, పి.వెంకటేశ్వర్లు, డాక్టర్, సిహెచ్ రాకేష్ భవాని,డాక్టర్, షేక్ జాహెదాబేగం,డాక్టర్, జి. సునీత,డాక్టర్, ఇ.శంకర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం...



జనగాం జిల్లా బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యం కారణంగా గొర్ల యాదగిరి మృతి చెందగా, వారి కుటుంబాన్ని బిజెపి మండల అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి పరామర్శించి, రూ.5000 ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డోజు రవీంద్ర చారి, జంజాల సురేష్, కొప్పు బాలమణి , శ్రీధర్, అచ్చయ్య, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు..

## వరంగల్. ఎం.జి.యం లో పాము కలకలం

వరంగల్ ఎం.జి.యం ఆసుపత్రిలో ఫీవర్ వార్డ్ లో పాము కాసేపు సిబ్బంధి ని మరియు రోగులను బయబ్రాంథి కి గురి చెసింధి.ఎలుకల సంఘటన మరువకముందే .మళ్ళీ పాము కలకలం సృష్టించింది. ఈ నేపధ్యంలో సిబ్బంధి వెంటనే అధికారుల కు సమాచారం ఇవ్వగా .వారు స్నేక్ మాస్టర్స్ ని పిలిపించారు. వెంటనే వారు పామును పట్టి తీసుకెళ్లారు.తరువాత సిబ్బంది మరియు రోగులు ఊపిరిపిల్చుకున్నారు....

## మునుగోడు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే హనుమంత్ సిందే మరియు తెరాస పార్టీ నేతలు




కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే హనుమంత్ సిందే మరియు పిట్లం మండల తెరాస నాయకులు కలిసి మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా సానిబండలో ఇంటింటా తిరుగుతూ ఎన్ని గల ప్రచారం నిర్వహించారు అనంతరం సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామంలో సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసినటువంటి సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయని వారు అన్నారు కచ్చితంగా తెరాసరి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు రాబోయే ఎలక్షన్ లో కూడా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గెలుపొందుతాడని ప్రజలు ఇంకా అభివృద్ధి బాటలో ఉంటారని అభివృద్ధి చెందుతారని వారు అన్నారు అనంతరం ఈ కార్యక్రమంలో పిట్లం మండల వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి తెరాస నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నారం వెంకటరామిరెడ్డి డిసిసిబి డైరెక్టర్ సాయి రెడ్డి సింగిల్ విండో చైర్మన్ శపథంరెడ్డి చిన్న కొడ ప్లల్ సొసైటీ చైర్మన్ నారాయణ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మైపాల్ రెడ్డి తెరాస పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com